అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231


ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :62 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 03 బుధవారం డిసెంబర్2025



## రాజధాని ముసుగులో రియల్ ఎస్టేట్ మాఫియా కోరలు

ప్రారంభమైన ఆశ... మిగిలిన ఆవేదన

అమరావతి
రాజధాని నిర్మాణం అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షగా మొదలై, చివరకు రియల్ ఎస్టేట్ మాఫియా చేతుల్లో ఒక పెద్ద వ్యాపారంగా మారిపోయిందనే ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. రాజధాని పేరు చెప్పి వేల ఎకరాల భూములు సేకరించి, వాటిని పారిశ్రామిక లేదా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు జరిగాయని రాజకీయ నాయకులు, మేధావులు, రైతుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.



2

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/అమరావతి: ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్ర రాజధానిగా అమరావతిని ప్రకటించినప్పుడు, లక్షల మంది ప్రజల కళ్లల్లో గొప్ప కలలు మెరిశాయి. ప్రపంచ స్థాయి రాజధానిగా రూపుదిద్దుకుంటుందన్న ఆశతో, కృష్ణమ్మ నదీ తీరంలోని 29 గ్రామాల రైతులు దాదాపు 34 వేల ఎకరాల సారవంతమైన భూమిని 'భూ సమీకరణ' పద్ధతిలో ప్రభుత్వానికి అప్పగించారు. రాజధాని అభివృద్ధిలో తమకు వాటా ఉంటుందని, వారి భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందని నమ్మారు.




## త్వరలోనే ఆర్టీసీకి 1000 ఈవీ బస్సులు

-విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
-ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం
-వినియోగదారుడే విద్యుత్ ఉత్పత్తిదారుగా మారే విధానాలకు ప్రోత్సాహం
-గత ప్రభుత్వ పీపీఏల రద్దుతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం పడిందన్న సీఎం

2

రాష్ట్రంలో పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాబోయే ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులన్నింటినీ ఈవీలుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. దీనికి అనుబంధంగా రాష్ట్రవ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మంగళవారం నాడు సచివాలయంలో విద్యుత్ శాఖపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోని ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై సుమారు రూ. 1,053 కోట్ల భారం పడనుంది. రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కీలకమైన ఈ పరిశ్రమలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. రిజర్వాయర్ల వద్ద పంప్ స్టోరేజీ ప్రాజెక్టుల (పీఎస్పీ) ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని, ఇందుకు జెన్‌కో, జలవనరుల శాఖ అధికారులు సంయుక్తంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు.

## రెండో విడత భూ సమీకరణకు గ్రీన్ సిగ్నల్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. రెండో విడత భూ సమీకరణకు (ల్యాండ్ పూలింగ్) రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఏడు గ్రామాల్లో భూములను సమీకరించేందుకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రక్రియను చేపట్టాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను ఆదేశిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులను విడుదల చేశారు.
రెండో విడతలో భాగంగా రాజధాని పరిధిలోని అమరావతి, తుళ్లూరు మండలాల్లో మొత్తం 16,666.57 ఎకరాల భూమిని సమీకరించనున్నారు. ఇందులో 16,562.52



2

ఎకరాలు పట్టా భూములు కాగా, 104.01 ఎకరాలు అసైన్డ్ భూములుగా ఉన్నాయి.

## పార్లమెంటులో సర్ ఆందోళనలు

ఉభయసభల్లో చర్చకు పట్టు-గందరగోళం మధ్య లోక్‌సభ నేటికి వాయిదా




2

న్యూఢిల్లీ,డిసెంబర్ 2(: ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనకు దిగడంతో పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లాయి. ఓట్ చోరీ, గద్ది చోరీ అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. ఫలితంగా ఉభయసభల్లో గందరగోళం నెలకొన్నది. లోక్‌సభ ను కంట్రోల్ పెట్టేందుకు స్పీకర్ ఓంబిర్లా చేసిన ప్రయత్నాలు ఫలించలేద

# రాజధాని ముసుగులో రియల్ ఎస్టేట్ మాఫియా కోరలు



.అయితే, పదేళ్లకు పైగా గడుస్తున్నా, అమరావతిలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. ఒక్క కిలోమీటరు రోడ్డు కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని, రాజధాని ప్రాంతం పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలతో నిండిపోయిందని ప్రతిపక్షాలు మరియు విమర్శకులు ఆరోపిస్తున్నారు. రాజధాని నిర్మాణం వెనుక, కొందరి స్వార్థ ప్రయోజనాలు దాగి ఉన్నాయనే రియల్ ఎస్టేట్ లూటీ ఆరోపణలు బలంగా ఉన్నాయి.



**భూ సేకరణ వెనుక మతలబు**

మొదటి దశలో సేకరించిన 54,000 ఎకరాల్లో (ప్రభుత్వ భూములు కలుపుకుని) ఇంతవరకు ఎంత అభివృద్ధి జరిగింది? రైతులకు తిరిగి ఇవ్వాల్సిన ప్లాట్లు ఎక్కడ ఉన్నాయి? ఏ కంపెనీలకు ఎంత భూమిని అప్పగించారు? అనే అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రతిపక్ష నాయకులు, ముఖ్యంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల డిమాండ్ చేస్తున్నారు.

**కొత్త భూమిపై అనుమానాలు:**

ఇప్పటికే సేకరించిన వేల ఎకరాలు ఉపయోగించకుండా, తాజాగా మళ్లీ అదనంగా 20,000 నుంచి 44,000 ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం ప్రయత్నించడం వెనుక 'రియల్ ఎస్టేట్ మాఫియా' ప్రయోజనాలు ఉన్నాయని విమర్శలు వస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్టులకు కూడా వేల ఎకరాలు అవసరం లేనప్పుడు, కేవలం 5,000 ఎకరాలు కొత్త ఎయిర్‌పోర్ట్ కోసం తీసుకోవడం వెనుక అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు భూమిని కట్టబెట్టే కుట్ర ఉందని షర్మిల సంచలన ఆరోపణ చేశారు.

**దళారుల పాత్ర:**

రాజధాని ప్రకటనకు ముందే ఇన్సైడర్ ట్రేడింగ్ ద్వారా అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు, వారికి సన్నిహితులు వేల ఎకరాలను అతి తక్కువ ధరలకు కొనుగోలు చేశారనే ఆరోపణలు కూడా వచ్చాయి. రాజధానిని కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారంగానే చూశారని, ప్రజల రాజధానిగా చూడలేదని విమర్శకులు చెబుతున్నారు.

**రైతుల్లో ఆందోళన**

రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల్లో ఆందోళన పెరిగింది."మాకు ప్రపంచ స్థాయి రాజధాని వద్దు, మాకు తిండి పెట్టే మునిసిపాలిటీ చాలు. భూములు ఇచ్చి 11 ఏళ్లయినా మా ప్లాట్లు ఎక్కడున్నాయో కూడా తెలియని పరిస్థితి" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వారికి రిటర్న్ ప్లాట్లు ఇవ్వడంలో జాప్యం, రాజధానిపై రాజకీయ అనిశ్చితి, అదనపు భూమి సేకరణ ప్రతిపాదనలు వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తమ భూములను కష్టపడి నమ్ముకున్న రైతులకు సరైన న్యాయం జరగకుండా, కేవలం రియల్ ఎస్టేట్ లాభాల కోసం కొత్తగా భూములు సేకరించడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు.అమరావతి రాజధాని అంశం నేడు అభివృద్ధి చర్చల కంటే, భూముల లూటీ మరియు రియల్ ఎస్టేట్ మాఫియా కోణంలోనే ఎక్కువగా చర్చకు వస్తోంది. రాజధానిని రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవంగా కాకుండా, ఒక వ్యాపార ప్రాజెక్టుగా చూడటం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సేకరించిన భూములకు సంబంధించిన పూర్తి పారదర్శకత, రైతులకు సరైన న్యాయం, మరియు రాజధాని అభివృద్ధిపై ఒక స్పష్టమైన విధానం ఇప్పటికైనా ప్రకటిస్తేనే, అమరావతిపై ఉన్న అనుమానాలు తొలగి, అసలైన అభివృద్ధి మొదలవుతుంది.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తగదు -వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల

కనిగిరి టౌన్,

డిమాండ్.. చేశారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకువైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల 6 వార్డు మాచవరం లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో,వార్డు అధ్యక్షులు సూరసాని చిన్న కాశిరెడ్డి(రాజబాబు) అధ్యక్షుతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



మాట్లాడుతూ, కోటి సంతకాల ప్రజా ఉద్యమంతో ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. మాజీ సీఎం జగన్ గారు పేద ప్రజలకు అందుబాటులో వైద్య విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రం లో 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుట్టారన్నారు.పీపీపీ విధానం ద్వారా ప్రభుత్వం ప్రైవేటుపరంగా మెడికల్ కాలేజీలను నడిపితే పేద ప్రజలకు వైద్య విద్య అందుబాటులో ఉండదన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఇక కార్పొరేట్ కబంధ హస్తాల్లోకి చేరి మెడికల్ సీటు అంటే రూ. కోట్లు పెట్టి కొనుక్కోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. అదే మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహిస్తే మెడికల్ సీట్ల నుంచి అనుబంధ ఆస్పత్రి వరకూ ప్రజలకు సేవలు సక్రమంగా అందుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి,సూరసాని నరసారెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి,బాపట్ల కొండలరావు, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, దాసరి మురళి,అయిమల్ల నాగమణి,సూరసాని చంద్రశేఖర్ రెడ్డి,పలుకూరి భాస్కర్,చిల్లసాయి వంకదారి రాజా, యనమల గోవింద్ రెడ్డి,కాసుల బాల గురవయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలోనే ఆర్టీసీకి 1000 ఈవీ బస్సులు

60 రోజుల్లోనే పనులు ప్రారంభం కావాలి

రాష్ట్రాన్ని ఒక 'న్యూ ఎనర్జీ హబ్'గా మార్చాలని ఆకాంక్షించిన చంద్రబాబు, ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐస్) పాలసీ కింద ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలు 60 రోజుల్లోనే తమ పనులను ప్రారంభించేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో 'పవర్ స్వాపింగ్' ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు.

గత ప్రభుత్వ నిర్ణయాలతో రూ.9 వేల కోట్ల భారం

గత పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని చంద్రబాబు విమర్శించారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏ) రద్దు నిర్ణయంతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం పడిందని, విద్యుత్‌ను వినియోగించుకోకుండానే కంపెనీలకు ఆ ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, సమర్థ నిర్వహణ ద్వారా విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే ఆ భారాన్ని సున్నాకు తగ్గించగలిగామని వివరించారు. ఈ సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్, ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌ల సీఎండీలు పాల్గొన్నారు.

## రెండో విడత భూ సమీకరణకు గ్రీన్ సిగ్నల్

ఈ సమీకరణ పూర్తయ్యాక, అదనంగా 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా అందుబాటులోకి వస్తుంది. దీంతో రాజధాని అభివృద్ధి పనుల కోసం మొత్తం 20,494 ఎకరాలు సిద్ధం కానున్నాయి.

**సమీకరించనున్న భూముల వివరాలు:**

అమరావతి మండలం (7,465 ఎకరాలు): వైకుంఠపురం, పెద్దమద్దూరు, ఏంద్రాయి, కర్లపూడి లేమల్లే గ్రామాల్లో భూములను సమీకరించనున్నారు.

తుళ్లూరు మండలం (9,097 ఎకరాలు): వడ్లమాను, హరిశ్చంద్రాపురం, పెద్దపరిమి గ్రామాల్లో భూ సమీకరణ చేపట్టనున్నారు.

భూ సమీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్‌డీఏ కమిషనర్‌కు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటికే మొదటి విడతలో భూములను సమీకరించగా, ఇప్పుడు రెండో విడత కూడా పూర్తయితే అమరావతిలో మౌలిక వసతుల నిర్మాణానికి అవసరమైన భూమి పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## కామ్రేడ్ పెంచలయ్య హత్యకు నిరసనగా జిల్లా బంద్ సందర్భంగా రాస్తారోకో

కావలి,

కామ్రేడ్ పెంచలయ్య హత్యకు నిరసనగా వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు ఇచ్చిన నెల్లూరుజిల్లా బంద్ పిలుపులో భాగంగా మంగళవారం కావలిలో ఏరియా ఆసుపత్రి వద్ద నుండి వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శనగా బయలుదేరి కోర్టుదగ్గర నుండి తిరిగి ఆర్టిసిబస్టాండు సెంటర్ కు ప్రదర్శన గాచేరుకొని అక్కడ రాస్తారోకో నిర్వహించడం జరిగింది.దీనివలన వాహనాలు భారీగా ఆగిపోవడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు పసుపులేటి పెంచలయ్య,సిపిఐ నాయకులు కోపర్తి నాగరాజు,సిపిఐ ఎంఎల్ నాయకులుఎల్. లక్ష్మారెడ్డి, ఎం ఆర్ పి ఎస్ నాయకులు జి వెంకటేశ్వర్లు, యు డి ఎస్ యు మాజీ నాయకులు కే భాస్కర్, మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఆర్డిటి కాలనీలో నివాసం ఉంటున్న సిపిఎం కార్యకర్త ప్రజా కళాకారుడు కామ్రేడ్ పెంచలయ్యను గంజాయి మూకలు హత్య చేయడాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండిస్తు



ఆయనకు జోహార్లు అర్పిస్తున్నామని అన్నారు. పెంచలయ్య నివాసం ఉంటున్న కాలనీలో గంజాయి డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలు ను అమ్మకుండా ఆ కాలనీలో యువతని ప్రజలను చైతన్య పరుస్తూ మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయడంతో గంజాయి మూకలు పథకం ప్రకారం హత్య చేశారని ఇలాంటి మూకలనుకఠినంగా శిక్షించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలు ఈ రాష్ట్రంలో లేకుండా చేస్తామని చెప్పిందని అధికారంలోకి వచ్చిన తరువాత చూసి చూడనట్లుగా ఉన్నదని దీనివలన గంజాయి అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం గంజాయి



ఇతర మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలని గట్టి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ గంజాయి అంతిమించే వరకు గతంలో జరిగిన సారా పోరాటం లాగా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ వెంకయ్య.పి తిరుపాలు,వై. కృష్ణమోహన్, బి కృష్ణయ్య,జై మధుసూదన్ రావు, సిపిఐ నాయకులు పి.బోస్ ,డి దర్గా బాబు,ఎమ్మార్పీఎస్ నాయకులు చేవూరికిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పి.వినీల్, ఎస్.కె అహ్మద్,డివైఎఫ్ఐ నాయకులుకే.చెన్నయ్య,మహిళా సంఘం నాయకులుఎం.శైలజ ఎస్ కె షబీర షామీమా తోపాటు వామపక్ష ప్రజా సంఘాలలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పార్లమెంటులో సర్ ఆందోళనలు

దాంతో స్పీకర్ ముందుగా సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో మధ్యాహ్నం 2 గంటల వరకు సభ వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ పునఃప్రారంభ మైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. గందరగోళం కొనసాగింది. దాంతో స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు. అంతకుముందు ప్రతిపక్ష సభ్యులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి ఓట్లు దోచిపెట్టే పని చేస్తున్నదని విమర్శించారు.

## బి ఆర్ఎస్ అభ్యర్థిగా ఒగ్గు సాయికిరణ్

జోగిపేట్

ఆందోల్ నియోజకవర్గం లో మంగళవారం రెండో విడత సర్పంచ్ నామినేషన్లు. వేయడంతో నేరేడు గుంట గ్రామ బి ఆర్ఎస్ అభ్యర్థిగా ఒగ్గు సాయి కిరణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థిగా నాపై నమ్మకంతో నిలబెట్టిన నేరడి గుంట గ్రామ ప్రజలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంప్ నిర్వహిస్తానని ప్రతి ఆడపిల్లకు పెళ్ళికానుక పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ అభ్యర్థిగా నన్ను నిలబెట్టినందుకు. మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్ బి ఆర్ ఎస్ మండల వైస్ ప్రెసిడెంట్గా పత్తి వీరేశం ప్రతి గ్రామపంచాయతీ నిధులను గ్రామానికి తీసుకువస్తానని ముఖ్యంగా యువకులకు క్రీడా పోస్తాంతో జిల్లాలో ఒక నేరడి గుంట గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అదేవిధంగా ప్రతి నిధులని గ్రామ అభివృద్ధికి ఏ విధంగా తీర్చిదిద్దాలని ముందడుగు వేస్తానని నేరేడు గుంట గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వారధి సతీష్ మాజీ ఎంపీటీసీ సంగమేశ్వరగొల్ల నారాయణ పరిపూర్ణం కోదండ కృష్ణ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మిద్దెల శ్రీధర్ రెడ్డి సీనియర్ నాయకులు ఉసిరిక పల్లి వీరయ్య వార్డ్ మెంబర్ మహేష్ సుధాకర్ కృష్ణ మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు





# రంగుల పిచ్చితో పేదల సొంతింటి కలను నీరుగార్చిన పాపం వైసీపీదే : ప్రత్తిపాటి

- టిడ్కో ఇళ్లపై, జగన్ తీసుకున్న రుణం తమపై పడిందన్న బాధలో ప్రజలున్నారు. - ఏప్రియల్ నాటికి పట్టణంలో నిర్మిస్తున్న 5,520 టిడ్కోఇళ్లల్లో గృహ ప్రవేశాలు చేయిస్తాం.

- ఫేజ్ -1 లో ఇళ్లు పొంది.. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న లబ్ధిదారులకు రుణమివ్వడానికి ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు ముందుకొచ్చాయి.

- టిడ్కో గృహాల నిర్మాణం.. లబ్ధిదారులకు రుణమంజూరుపై అధికారులు, బ్యాంకర్లు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

చిలకలూరిపేట అక్షర విజేత

2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహాల్ని నిరుపయోగంగా మార్చి లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేసిందని, గత పాలకులు రంగుల పిచ్చితో పేదల సొంతింటి కలను నీరుగార్చారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని టిడ్కో గృహాల నిర్మాణం.. కేటాయింపు.. లబ్ధిదారులకు రుణ మంజూరు తదితర అంశాలపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి, మీడియాతో మాట్లాడారు.

**ఫేజ్ -1లో ఇళ్లు మంజూరైన 520 మంది లబ్ధిదారులకు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ద్వారా రుణం..**

ఇళ్లు పొందిన లబ్ధిదారులకు జాతీయ బ్యాంకులు ఇప్పటికీ వివిధ కారణాలతో రుణాలు మంజూరు చేయలేదని, వారికి రుణాలు అందించేందుకు కొన్ని హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు. ఈజీ హౌసింగ్ ఫైనాన్స్, ఐ.ఐ.ఎఫ్.ఎల్ ఫైనాన్స్ సంస్థలు టిడ్కో లబ్ధిదారులకు రుణాలివ్వడానికి ముందుకొచ్చాయన్నారు. ఇళ్లను సద్వినియోగం చేసుకునేవారికి నిబంధనలు సడలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామని సదరు సంస్థల ప్రతినిధులు చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. ఫేజ్ -1 లో అర్హత పొందిన 520 మంది లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వాల్సి ఉందని, వారంతా ఒకేసారి పూర్తిసొమ్ము కట్టినా, లేదా బ్యాంకులు, ప్రైవేట్ సంస్థల రుణం తీసుకున్నా ఇళ్లు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుం దన్నారు. ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు పదిరోజుల్లో రుణాలు అందించేలా చూస్తామని హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు.



**టీడీపీ ప్రభుత్వం ఎలక్ట్రానిక్ పద్ధతిలో కేటాయించిన ఇళ్లను కూడా జగన్ రద్దుచేసి, పేదల ఆశలపై నీళ్లు చల్లాడు**

2014లో టీడీపీ ప్రభుత్వం పేదలకు సొంతిళ్లు అందించి వారి కలలను నిజం చేయాలనే గొప్పఆశయంతో కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టిందన్నారు. 80 నుంచి 90శాతం వరకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి రాజకీయాలకు అతీతంగా..ఎలక్ట్రానిక్ పద్ధతిలో డ్రా తీసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందచేయడం జరిగిందన్నారు. కానీ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం కేటాయించిన ఇళ్లను కూడా రద్దుచేసి, లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్లిందని, తామే సొంతంగా ఇళ్లు నిర్మించి ఇస్తామన్న వైసీపీనేతలు చివరకు పేదల్ని నమ్మించి మోసగించిందన్నారు. రూపాయి ఖర్చు లేకుండా పేదలకు ఇళ్లు అందిస్తామని నమ్మబలికిన జగన్.. టీడీపీప్రభుత్వం నిర్మించిన ఇళ్లపై తన పార్టీ రంగులు వేయించి, ఇళ్లపై తన బొమ్మలు వేయించుకొని చివరకు పేదల ఇళ్లను తాకట్టు పెట్టి రుణం పొందాడన్నారు. ఆ రుణభారం తమపై పడటంతో ఏం చేయాలో తెలియక పేదలు గగ్గోలు పెడుతున్నారని, జగన్ అధికారం కోల్పోయినా.. ఆయన పాపాలు మాత్రం ప్రజల్ని వేధిస్తూనే ఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

**గెలిచిన వెంటనే టిడ్కో గృహాలపై దృష్టి పెట్టి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేశాను**

కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తప్పుల్ని సరిచేస్తూ.. అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. గతంలో దెబ్బతిన్న ఇళ్లకు మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనతోపాటు.. ప్రార్థనామందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సచివాలయ భవనాలు, కులవృత్తుల వారికి ప్రత్యేక గదులు, శ్మశానాల ఏర్పాటు వంటివి టిడ్కో గృహ సముదాయం వద్ద చేపట్టినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. టిడ్కో ఇళ్లలో నివాసముండే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్న సదుద్దేశంతో తాను వచ్చాక టిడ్కో సముదాయంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయించానని, అసాంఘిక కార్యకలపాలకు అడ్డుకట్ట వేయించడం జరిగిందని ప్రత్తిపాటి చెప్పారు.

**వచ్చే ఏప్రియల్ నాటికి 5,520 ఇళ్లల్లో గృహ ప్రవేశాలు చేయిస్తాం..**

వచ్చే ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలనే కృత నిశ్చయంతో కూటమిప్రభుత్వం ఉందన్న ప్రత్తిపాటి. ఆ క్రమంలో పట్టణంలో నిర్మించిన 5,520 ఇళ్లల్లో ఏప్రియల్ నాటికి గృహప్రవేశాలు జరిగేలా కార్యాచరణ చేపట్టామన్నారు. ఇళ్లు పొందిన లబ్ధిదారులు వాటిలో నివాసముండకపోతే.. వారు అర్హులైన ఇతరులకు వాటిని అప్పగించాలని ఆయన సూచించారు. నివాసం ఉండకపోతే నీటి పంపులు, మరుగుదొడ్లు, పైపులు, ఎలక్ట్రిక్ వ్యవస్థ పాడవతున్నాయన్నారు. ఎవరో ఒకరు నివాసముంటే ఇళ్లు పాడైపోకుండా ఉంటాయని, తద్వారా ప్రభుత్వంపై అదనపు



భారం పడదనేదే తమ ఉద్దేశమన్నారు.

సమీక్ష సమావేశంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, తుపాకుల అప్పారావు, మెప్మా పీడీ, బ్యాంకు అధికారులు , మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు , టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాల్ని చిరు, వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి : ప్రత్తిపాటి

- ట్రాఫిక్ కు, ప్రజలకు ఇబ్బంది లేకుండా వ్యాపారులు తమ కార్యకలాపాలు నిర్వహించుకోవాలి.

- చిరు .. వీధి వ్యాపారులకు 25 తోపుడు బండ్లు అందచేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.







చిలకలూరిపేట అక్షర విజేత

చిరు, వీధి వ్యాపారులు ప్రయోజనాల కోసం కూటమిప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేయాలన్నఆలోచనలో ఉందని, ఇప్పటికే నెల్లూరు పట్టణంలో అధునాతన హంగులతో కొన్ని దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారులకు ఇవ్వడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని వీధి, చిరు వ్యాపారులకు జేడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు తో కలిసి తోపుడు బండ్లు అందచేశారు. స్థానిక రోటరీ క్లబ్ సభ్యులు, టీడీపీ నాయకులు కీ.శే తియ్యగుర కోటిరెడ్డి, మక్కెన చిన్నరమయ్య జ్ఞాపకార్థం రోటరీ విభాగం తయారుచేయించిన 25 బండ్లను 25 మంది లబ్ధిదారులకు అందించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై చిరు, వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలన్న ప్రత్తిపాటి. ఆర్థిక క్రమశిక్షణ, నాణ్యతతో కూడిన వస్తువులు, ఆహారపదార్థాల విక్రయంతో వ్యాపారంలో రాణించవచ్చు న్నారు.

**బ్యాంకులు చిరు, వీధి వ్యాపారులు ఉన్నతికి సహకరించాలి..**

చిరు, వీధి వ్యాపారుల పనితీరు, ప్రతిభ, ఆదాయాన్ని కొలమానంగా తీసుకొని బ్యాంకులు వారి వ్యాపారాభివృద్ధికి సహకరించాలని ప్రత్తిపాటి సూచించారు. పట్టణంలోని చిరు, వీధి వ్యాపారులకు ప్రభుత్వపరంగా అవసరమైన సహాయసహకారాలు అందిస్తామని, వారు కూడా బాధ్యతాయుతంగా వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. ప్రధాన కూడళ్లలో వ్యాపారాలు చేసుకునేవారికి తోపుడు బండ్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ట్రాఫిక్ కు అడ్డంకులు లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చిరు వ్యాపారులు తమ కార్యకలాపాలు కొనసాగించుకోవాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. తోపుడు బండ్లు అందించిన రోటరీ క్లబ్ సభ్యులు ఉప్పుటూరి ప్రసాద్, రామ సుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు, అడుసుమల్లి మోహనరావు తదితరులకు ఈ సందర్భంగా ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్థానిక విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందజేత, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో కూడా తమ వంతు సేవలందిస్తున్న రోటరీ క్లబ్ నిర్వాహకుల సేవలు వెలకట్టలేనివని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, మల్లెల శివనాగేశ్వరరావు, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, రోటరీ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ కొండాపురం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నమంత్రాలయం వైయస్సార్సీపి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి. సర్పంచ్ తెల్లబండ భీమయ్య



అక్షర విజేత మంత్రాలయం

కర్నూలు జిల్లా. మంత్రాలయం గ్రామ శివారులో వెలసిన శ్రీ కొండాపురం ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి . అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువ కప్పి సన్మానించిన ఆలయ పూజారులు గోపాల్.. ఈయనతో పాటు సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, జిమ్మి, రాము, నరసింహ, బొంబాయి నరసింహ, భీమయ్య

## ఆదోని జిల్లా చేసేంత వరకు పోరాటం ఆగదు

కరువు వలసల నివారణ ఏకైక మార్గం ఆదోని జిల్లా ఏర్పాటుతోనే




అక్షర విజేత ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు లోనే ఆదోని జిల్లా సాధన జేఏసీ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ భారీ ర్యాలీ అనంతరం సోమప్ప సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ కమలే గణేష్ ఉదయ్ శేఖర్ ఖాజా కృష్ణ అఫ్రీది రఘు బతకన్నా మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వెనుకబడినటువంటి పశ్చిమ ప్రాంతమైన ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం పత్తికొండ ఆలూరు తో కూడినటువంటి నియోజకవర్గలను జిల్లా గా ప్రకటించేంతవరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తూనే ఉంటామని వారు అన్నారు ముఖ్యంగా జిల్లా గా ఏర్పడితే విద్య వైద్యం అలాగే వ్యవసాయం ఇంకా మెరుగుపడతాయని అలాగే మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జిల్లాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్ విడుదల చేస్తుందని వారు తెలిపారు ఆదోని కొత్త జిల్లాతో టెక్నికల్ కోర్స్ అయినటువంటి ఐఐటి విద్య అందుబాటులోకి వచ్చి కొత్త యూనివర్సిటీ కూడ మంజూరు అవుతాయని వారు ఉద్ఘటించారు కావున రాజకీయ నాయకులు పార్టీలు జిల్లా ఏర్పాటుకై నడుం బిగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి యువజన ప్రజా మహిళా సంఘాల నాయకులు ఈరమ్మ రాజు మహేంద్ర బలరాం రాజీవ్ నాగరాజు చార్లెస్ రామతీర్థం అమ్రేష్ అనీఫ్ ఏసోబు ఏనుగు బాల సత్యనారాయణ రెడ్డి పిరు భాష

# స్కౌట్ అండ్ గైడ్స్‌లో గురుకులం విద్యార్థుల ప్రతిభ

**- 9 విభాగాల్లో అవార్డులు కైవసం**

**-అభినందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**-విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత**



తాడేపల్లిగూడెం (అక్షర విజేత/ పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ఉత్తరప్రదేశ్ లోని లక్నో నగరంలో నిర్వహించిన స్కౌట్ అండ్ గైడ్స్ నేషనల్ జంబోరి శిబిరంలో తాడేపల్లిగూడెం మండలం పెద తాడేపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వివిధ విభాగాల్లో అవార్డులు సాధించారు. ప్రిన్సిపల్ రాజారావు ఆధ్వర్యం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో స్కౌట్ అండ్ గైడ్స్ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించడం అభినందనీయం అన్నారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక, స్కౌట్ అండ్ గైడ్స్ లాంటి కార్యక్రమాల్లో నైపుణ్య అభివృద్ధిని ప్రదర్శించి విజయం సాధిస్తే ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు త్వరితగతిన లభిస్తాయి అన్నారు . ఎంచుకున్న రంగంలో విజయం సాధించే వరకు కృషి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. అదే స్ఫూర్తితో పెదతాడేపల్లి గురుకులం విద్యార్థులు నవంబర్ 23 నుంచి 29 వరకు లక్నోలో స్కౌట్ అండ్ గైడ్స్ జంబోరి లో జరిగిన 10 విభాగాల్లో ప్రతిభ కనబరిచి 9 విభాగాల్లో నైపుణ్యం కనబరిచి గ్రేడ్స్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. ప్రిన్సిపల్ రాజారావు మాట్లాడుతూ ప్రతీ 4 సంవత్సరాలకు ఒక సారి జరిగే నేషనల్ జంబోరి శిభిరము లో పాల్గొనడానికి విద్యార్థులను ప్రోత్సహించి ఎమ్మెల్యే శ్రీనివాస్ 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారన్నారు. అంతే కాకుండా ఎమ్మెల్యే కార్యాలయం నుంచి విద్యార్థులు వెళ్లి వచ్చేవరకు మానిటరింగ్ చేశారన్నారు. జంభోరి లో అన్నీ రాష్ట్రాల నుండి సుమారుగా 20 వేల మంది పాల్గొన్నారన్నారు. మన రాష్ట్రం నుండి 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గురుకులం విద్యార్థులు 56 మంది పాల్గొన్నారు. వీరు 10 పోటీల్లో పాల్గొనగా 9 పోటీల్లో మంచి గ్రేడ్స్ సాధించారన్నారు. విద్యార్థులు ప్రత్యేకంగా పాల్గొన్న బ్యాండ్ ప్రదర్శనకు (ఏ) గ్రేడ్ వచ్చిందని చెప్పారు. విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొని కనపరిచిన ప్రతిభ అభినందనీయం అన్నారు సహకరించిన రాష్ట్ర,జిల్లాస్థాయి అధికారులకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి వై. నారాయణ, సమగ్ర శిక్ష అధికారి శ్యామసుందర్, డిసిఓ ఉమాకుమారి, స్కౌట్ అండ్ గైడ్ సెక్రటరీ ఉంగరాల నాగేశ్వరరావు అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# హిందువులుగా మారిన క్రైస్తవ కుటుంబం

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

మండలంలోని పడాల గ్రామానికి చెందిన ఈరి ఎస్తేరు రాణి వారి కుటుంబ సభ్యులు మూడు దశాబ్దాల క్రితం క్రైస్తవ మతం స్వీకరించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సభ్యుల పరిచయంతో తిరిగి వారి కుటుంబ సభ్యులు హిందూ మతాన్ని స్వీకరించారు. వారిని ఆర్ ఎస్ ఎస్ జాతీయ కార్యకారిణి సభ్యులు మాననీయ భాగయ్య, శ్రీ వాసవి పీఠం అధిపతి శ్రీ శ్రీధర్ స్వామీజీ సమక్షంలో సత్కరించి అభినందించారు. స్థానిక రెల్లి కాలనీకి చెందిన నిమ్మకాయల సాయికిరణ్ సమరసత సేవ ఫౌండేషన్ సహకారంతో తిరుమలలో అర్చక శిక్షణ పొంది ప్రస్తుతం రెల్లి కాలనీలోనే బాల కనకదుర్గ ఆలయంలో అర్చకులుగా సేవలందిస్తున్న సాయికిరణ్ ను సత్కరించారు. దశాబ్ద కాలంగా మానవతా హిందూ రుద్రభూమి శాంతి రథం డ్రైవర్ గా సేవలందిస్తున్న తాడికొండ డేవిడ్ రాజు, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. భారత సైన్యంలో రెండున్నర దశాబ్దాల పాటు సేవలందించి తపాలా శాఖలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న యనమండ హనుమంతరావు, స్వర్ణకార వృత్తిలో ఐదు దశాబ్దాలుగా రాణించి ఎందరో శిష్యులు తయారుచేసిన కాకరపర్తి బ్రహ్మానంద%శీ% లను, శ్రీధర్ స్వామీజీలు అభినందించి శాలువాతో సత్కరించారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతనలో జీవించాలి

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రతి ఒక్కరూ దైవచింతనలో జీవించినప్పుడే జన్మ సార్థకం అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. క్యాంప్ కార్యాలయం లో మంగళవారం తనను కలిసిన రాష్ట్ర ముస్లిం మైనార్టీ సభ్యుల తో ఆయన మాట్లాడారు. తాడేపల్లిగూడెంలో నిర్వహించే ముస్లిం ధార్మిక సభకు సేకరించవలసిందిగా ముస్లిం సోదరులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కుమారుడు జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ బాజీ, పెద్ద మసీదు ఉపాధ్యక్షులు షేక్ షంషుద్దీన్, కాజా, మౌలానా, మునీర్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాలకు వీలు లేకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టాలి

**అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా -పాయకరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**





పాయకరావుపేట,(అక్షర విజేత) :
జాతీయ రహదారిపై ప్రమాదాలకు వీలు లేకుండా గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని
అనకాపల్లి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తూహిన్ సిన్హా ఆదేశించారు.జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల ప్రక్రియలో భాగంగా మంగళవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయన నర్సీపట్నం డిఎస్పి పోతిన శ్రీనివాసరావు పర్యవేక్షణలో స్టేషన్ రికార్డులను పరిశీలించారు.ఇందులో భాగంగా ఎస్పీ తూహిన్ సిన్హా స్టేషన్ లో నమోదైన నేరాల సంఖ్య,జనరల్ డైరీ నిర్వహణ విధానం (దినచర్య నమోదు పుస్తకం)పాత కేసుల వివరాలతో పాటు ఫిర్యాదుదారులకిచ్చే రసీదుల జారీ విధి విధానాలు,ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నిర్వహణ తీరుతెన్నులు సహా స్టేషన్లో పోలీస్ సిబ్బంది ఏయే షిఫ్ట్ ల్లో ఏఏ విధులు నిర్వహిస్తున్నారనే దానిమీద స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జి అప్పన్నను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ తూహిన్ సిన్హా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.విధి నిర్వహణలో
సిబ్బంది స్థానికంగా నివాసం ఉండాలి తప్పిస్తే వేరే ప్రాంతాల నుండి రాకపోకలు సాగించరాదని సూచించారు.సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా వ్యహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.జాతీయ రహదారి తదితర ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది రాత్రి వేళ గస్తీ సమయంలో విధిగా రేడియం జాకెట్లు సహా హెల్మెట్లు ధరించాలని సూచించారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని సిఐ అప్పన్నను ఆదేశించారు.జాతీయ రహదారిపై ట్రాఫిక్ క్రమ బద్ధీకరణతో పాటు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.ప్రధానంగాస్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి మీద ప్రమాదాల ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా రహదారి భద్రత చర్యలకు సంబంధించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు సలహాలను అందజేశారు.

# వాజేడు- వెంకటాపురం, భద్రాచలం ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి



వాజేడు
వెంకటాపురం నూగురు: ములుగు జిల్లా వాజేడు వెంకటపురం మండలాలలో భద్రాచలం ప్రధాన రహదారి గుంతల మయమైందని వెంటనే పూడ్చి మరమతు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ములుగు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. వెంకటాపురంలో మండల అధ్యక్షులు రాయుడు జయరాజు అధ్యక్షతన జరిగిన ఎన్ హెచ్ ఆర్ సి. ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ఇసుక క్వారీలు ఉన్న ప్రదేశంలో ఒకపక్క ఆదాయం వచ్చినప్పటికీ ప్రజలు బాధపడే విధంగా రోడ్లు ఉండడం దురదృష్టకరమని ఆయన అన్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా ప్రయాణించడానికి వీలు లేని స్థితిలో రోడ్లు ఉన్నాయని ఆయన అన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ములుగు జిల్లా కలెక్టర్ ఈ అంశంపై ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. ఇలాంటి దుర్భరమైన రోడ్లపై పర్యవేక్షణ చేయకుండా, మరమ్మత్తు కోసం ప్రభుత్వానికి రిపోర్ట్ చేయకుండా జాప్యంగా వ్యవహరించే రోడ్డు భద్రత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజల సౌకర్యార్థం అధికారులు పనిచేయాలని, ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం సుభాషిని, మండల ప్రధాన కార్యదర్శి పద్మ, వాజేడు, వెంకటాపురం మండల నాయకులు లూర్దు రాజు, రామకృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పట్లోళ్ల రాజు పటేల్






అందోల్)
ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్తిగా పట్లోళ్ల వైద్యనాథ్ (రాజు పటేల్) నామినేషన్ వేయడం జరిగింది. మంగళ హారతులతో డప్పు చప్పుళ్ల మధ్య అభిమానుల కోలాటాలతో టపాసుల కాల్పులతో భారీ జన సందోహం తో గ్రామ దేవతల సందర్శిస్తూ వారి ఆశీస్సులు పొందుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ గారి దీవెనలు తీసుకుంటూ కులదైవం మహాత్మా బడవేశ్వరుడి అండదండలతో గల్లీ,గల్లీలో తిరుగుతూ నామినేషన్ వేయడం జరిగింది.ఈసందర్భంగా పట్లోళ్ల రాజు పటేల్ మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశానుసారం మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ చందులత వీరమల్లన్న ఆశీస్సులోతో నామినేషన్ వేయడం జరిగిందని అన్నారు.గ్రామ అభివృద్ధి విషయంలో చేర్మన్ జగన్ మోహన్ రెడ్డి,,వీరమల్లన్న చేసిన,చేస్తున్న అభివృద్ధి ని కొనసాగిస్తూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకి హామీ ఇస్తున్నామని చెప్పారు.ఇప్పుడు హాస్పిటల్ నిర్మాణం,గూడెం కి రోడ్డు, ఎర్రారం కి రోడ్డు మరియు ఇతర అభివృద్ధి పనులు చేస్తూ గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తామని చెప్పారు.అన్ని ఆలోచించి అందరిని దృష్టిలో పెట్టుకుని ఆలోచించి ఓటు వేయాలని ప్రజలని కోరారు.మాజీ సర్పంచ్ చందులత వీరమల్లన్న మాట్లాడుతూ వంద శాతం అభివృద్ధి చేస్తూ నేను చేసిన అభివృద్ధి ని రాజు పటేల్ తో కూడా చేపిస్తానని హామీ ఇస్తూ వంద శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజు ని గెలిపించుకుని మంత్రి దామోదర రాజనర్సింహ కి గిఫ్ట్ ఇస్తామని తెలిపారు.నామినేషన్ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోడ్డోళ్ల కిష్టయ్య,ఉపసర్పంచ్ గున్నాల నాగప్ప,వీరశైవ సమాజం పెద్దలు మరియు అన్ని కుల యువజన సంఘాలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు పార్టీ పెద్దలు మాజీ సర్పంచ్ చందులత వీరమల్లప్ప.తదితరులు పాల్గొన్నారు.

# పస్తాపూర్ లో వ్యక్తి దారుణ హత్య

జహీరాబాద్):
జహీరాబాద్ మండలంలోని పస్తాపూర్ లో మంగళవారం ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారు.పోలీసుల కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఝరాసంగం మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన నబీ పటేల్ కుమారుడు మహబూబ్ (30)జహీరాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్నారు.ఎప్పటిలాగే విధులకు వెళ్లిన ఆయన పట్టణంలోని పస్తాపూర్ శివారులో గల స్మశాన వాటిక సమీపంలో మంగళవారం శవమై కనిపించాడు.అక్రమ సంబంధమే ఈ హత్యకు కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న జహీరాబాద్ సీఐ శివలింగం,ఎస్సై వినయ్ కుమార్ లు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.